

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం 29 జనవరి 2026 పేజీలు 8

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట


## ముస్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు

# రాజకీయ పక్షాలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్నిరాజకీయపార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ కోరారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమా వేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికలపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు మంగళవారం షెడ్యూల్ జారీ చేసిందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని 6 మున్సిపాలిటీలు, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, వార్డు సభ్యులకు నిర్వహించే ఎన్నికల సందర్భంగా బుధవారం అన్ని మున్సిపాలిటీలలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రచురించడం జరిగిందని తెలిపారు.ఈనెల 28 నుండి 30 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని,ఈ నెల 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3 న నామినేషన్ల ఉపసంహరణ అదేరోజు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రచురించడం జరుగుతుందని, ఫిబ్రవరి 11 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఉంటుందని, ఫిబ్రవరి 13 న ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సందర్భం గా నామినేషన్ల స్వీకరణకు ప్రతి మున్సిపాలిటీలో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 70 మంది రిటర్నింగ్ అధికారులు, 68 మంది సహాయ రిటర్నింగ్ అధికారులను నియమించామని, ప్రతి ఆర్ ఓ కు రెండు లేదా మూడు వార్డులు వస్తాయని ,అన్ని నామినేషన్ కేంద్రాలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశామని, మున్సిపల్ ఎన్నికలలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం జరుగుతుందని, బ్యాలెట్ పేపర్ ముద్రణ ,ఇతర అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుండి ఎన్నికల ఖర్చు బుక్ చేయడం జరుగుతుందని, నామినేషన్లు వేసే సమయంలో అభ్యర్థితో పాటు, మరో ఇద్దరిని నామినేషన్ వేసే ఆర్ ఓ గదిలోకి అనుమతించడం జరుగుతుందని, అలాగే రెండు వాహనాలకు అనుమతి ఉంటుందని (మిగతావార్త 2వ పేజీలో)

## నోడల్ అధికారులు బాధ్యతలను

# సక్రమంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్





**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నోడల్ అధికారులకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి ఎన్నిక లను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమా వేశ మందిరంలో మున్సిపల్ ఎన్ని కల నోడల్ అధికారులతో ఆయన సమా వేశం నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆయా నోడల్ అధికారులకు బాధ్యతలను అప్పగించడం జరిగిందని, ఎన్నికల సంఘం ఆదే శాలమేరకు అధికారులందరూ ఎన్నికలనిర్వహణకు సిద్ధం కావడమే కాకుండా , వారి అంశానికి సంబంధించిన బాధ్యతలను ఎలాంటి పొరపాట్లకు, నిర్లక్ష్యం చేయకుండా నిర్వహించాలని తెలిపారు .ప్రతినోడల అధికారి ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకొని వారు చేసే విధులకు సంబంధించి ముందే ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా వచ్చేఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, ఆయా మున్సిపాలిటీ స్థాయిలో ప్రతి అంశానికి ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందని, జిల్లా స్థాయి నోడల్ అధికారి వారితో సమన్వయం చేసుకుని విధులు నిర్వహించాలని చెప్పారు.మున్సిపల్ఎన్నికల సందర్భంగా నల్గొండ జిల్లాలో ఏ మున్సిపాలిటీ లోను రీకౌంటింగ్కి అవకాశం ఇవ్వొద్దని, ఎన్నికలప్రవర్తనా నియమావళినితు.చతప్పకుండా అమలు చేయాలని, ఎన్నికల విధులలో ఎవరు నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించ మని హెచ్చరించారు.అదనపు ఎస్పీ రమేష్, మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆదిత్య, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి, నోడల్ అధికారులు ఉన్నారు.

## డా.బీ.ఆర్.అంబేద్కర్‌కు అవమానం అంటే

# ప్రజాస్వామ్యంపై దాడి






### ఎంఆర్పీస్ నాయకులు రెడపంగు వెంకటేశ్వర్లు

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియో జకవర్గం మఠంపల్లి మండల కేంద్రం లో సోమవారం జరిగిన రిపబ్లిక్ డే వేడుకలు తీవ్రవివాదానికిదారి తీశాయి. రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు న నిర్వహించే వేడుక ల్లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయక పోవడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. నాగార్జున సిమెంట్ పరిశ్రమలో గణ తంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో డా. బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటం లేకపోవడం పట్ల బహుజన సంఘాలు,ఎంఆర్పీస్ నాయకులు,దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తు నా న్నయి. ఈ సందర్భంగా మఠంపల్లి మండలం పెదవీడు గ్రామానికి చెందిన ఎంఆర్పీస్ నాయకులు రెడపంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డా. బీ.ఆర్. (మిగతావార్త 2వ పేజీలో)

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

### ఎన్నికల్లో జోనల్ అధికారుల పాత్ర కీలకం



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** మున్సిపల్ఎన్నికలను జిల్లాలో పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జోనల్ అధి కారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశం మంది రంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన జోనల్ అధికారులు,ఎఫ్ ఎస్‌టి ,ఎస్ ఎస్ టి ,వి ఎస్ టి, వ్యయ పరిశీలికుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ప్రతి జోన్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లపై జోనల్ అధికారులు నేరుగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, సిబ్బం ది నియామకం, ఓటర్లకు అవసరమైన మౌలిక సదు పాయాల కల్పన వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించా లన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసు కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలనికలెక్టర్ అధికారులనుఆదేశించారు.సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకుని శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత జోనల్ అధికారులపై ఉందన్నారు.పోలింగ్ రోజున ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చూసుకోవాలని, ఫిర్యాదులకు తక్షణ స్పందన అందించాలని ఆదేశించారు.వ్యయ పరిశీల కులు ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చు పరిమితిని తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షించడం వ్యయ పరిశీలకుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.డబ్బు, బహుమతులు, మద్యం వంటి వాటి అక్రమ పంపిణీని అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్‌తో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద లావాదేవీలపై నిఘా ఉంచి,అవసరమైతే తక్షణ ఎస్ఎస్ టి బృందాలనగదు, మద్యం, బహుమతులు, ఇతర ప్రలోభక వస్తువుల అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని అన్నారు.చెక్?పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిం చాలని ఎఫ్ఎస్‌టి బృందాలు క్షేత్రస్థాయిలో చురుకుగా తిరుగుతూ ఫిర్యాదులపై తక్షణమే నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్‌కే సీతా రామారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలోప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, పెళ్లిళ్లకు సంబందించి ఆస్పత్రికి వెళ్లే వారి విషయంలో ఉదాసీనతతోవ్యవహరించాలని,నగదు, మద్యం పట్టు బడితే వీడియోగ్రఫీ ద్వారా చిత్రీకరించాలన్నారు. ఈశిక్షణ కార్యక్రమానికి ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, వ్యయ పరిశీలకుల నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్, మాస్టర్ ట్రైనర్ రమేష్, జోనల్ అధికారులు,వ్యయపరిశీలకులు పాల్గొన్నారు.

# తొలిరోజు 24 నామినేషన్లు దాఖలు

**మందకొడిగా సాగిన నామినేషన్ల ప్రక్రియ**

**కాంగ్రెస్ లో టికెట్ల లొల్లి ..అయినా నామినేషన్ వేస్తున్న ఆశావాహులు**

**నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత**

**నామినేషన్ల ప్రక్రియ ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**




**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విధితమే. ఈమేరకు బుధవారం నుంచి నామినేషన్ స్వీకరించాలని షెడ్యూల్ విడుదల చేసింది.జిల్లాలో ఐదు మున్సిపాలిటీల్లో తొలి రోజు బుధవారం సూర్యాపేట 13, కోదాడ 1, తిరుమలగిరి 9, నేరేడుచర్ల 1, హుజూర్ నగర్ నిల్ మొత్తం 24 నామినేషన్లు బరిలో నిలిచే అభ్య ర్థులు వేశారు. జిల్లాలోని సూర్యాపేట ,హుజూర్నగర్ ,తిరుమలగిరి , కోదాడ , నేరేడుచర్ల మున్సిపా లిటీలల్లో మొత్తం 141 వార్డులు ఉన్నాయి. ఈ ఐదు మున్సిపాలిటీలో అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు ఏర్పాటు చేశారు .నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఎస్పీ నరసింహ గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. హుజూర్నగర్ మున్సిపాలిటీలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. మిగిలిన మున్సిపాలిటీల్లో నామినేషన్లు దాఖలు అయ్యాయి. గురూ, శుక్రవారం లో నామినేషన్లు పెరగనున్నాయి.

**టెన్షన్.. టెన్షన్..**

సూర్యాపేట కాంగ్రెస్ లో ఇప్పటివరకు ఎవరికీ టిక్కెట్ వస్తుందో ఎవరికి రాదో అన్న భయంతోనే అభ్యర్థులు టెన్షన్ టెన్షన్ పడుతున్నారు. రెండు రోజుల్లోనే నామినేషన్లు వేయాల్సి ఉంది. అయితే కొందరు ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మరికొందరు టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కి సంబంధించిన అభ్యర్థులకే బీఫామ్ వస్తుందని పేటలో జోరుగా చర్చించుకుంటున్నారు. కానీ ఇద్దరిలో ఎవరు పార్టీ బీఫామ్ ఇస్తారో అంతు చిక్కడం లేదని ఆశావాహులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి కష్టపడి పార్టీ కోసం పనిచేస్తే టికెట్ల వద్దకు వచ్చేసరికి ఇలాంటి టెన్షన్ ఏంటో అర్థం కావడం లేదని కాంగ్రెస్ ఆశావాహులు వాపోతున్నారు. సూర్యాపేట కాంగ్రెస్‌లో వర్గ విబేధాలతో సామాన్య కార్యకర్తలు విసిగిపోతున్నారు. కోదాడలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఇప్పటికే సమావేశం ఏర్పాటు చేసి ఎవరెవరు ఏ వార్డులోబరిలో ఉండాలో తేల్చినట్లు తెలుస్తోంది .గురువారంఅన్ని వార్డుల్లో అభ్యర్థులు నామినేషన్ వేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికె రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్నగర్ మున్సి పాలిటీలో పోటీలో నిలిచే అభ్యర్థులందరికీ సమాచారం చేరవేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. తిరుమలగిరి, నేరేడుచర్ల మున్సిపాలిటీలో ఇంకా పూర్తి స్థాయిలోఅభ్యర్థులకు ఎలాంటిసమాచారం అందకపోవడంతోఆందోళనలో ఉన్నారు . ఏదేమైనా రేపటితో తేలకపోతే కాంగ్రెస్ రెబల్స్ గా మారే ప్రమాదం ఉంది. దీంతో పార్టీకి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని మేధావులు చర్చించుకుంటున్నారు. బి ఆర్ ఎస్ లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్ని మున్సిపాలిటీల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలని సూచించారు. ఇప్పటికే బరిలో ఎవరినిదింపాలో అన్న దానిపై క్లారిటీ ఇచ్చారు. బీజేపీ లో అధ్యక్షురాలు శ్రీలతా రెడ్డి, సంకినేని వెంకటేశ్వర రావు అభ్యర్థులను గురువారం ప్రకటించానున్నారు.

**పటిష్ట భద్రత..**

జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల వద్ద నామినేషన్ కేంద్రాల్లో శాంతి భద్రతలకు విగాతం కలవకుండా జిల్లా ఎస్పీ నరసింహ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు .అంతేకాకుండా ఆయన ఎప్పటికప్పుడు అన్ని మున్సిపాలిటీలో నామినేషన్ కేంద్రాల వద్ద పరిస్థితిని ఆరా తీశారు .సీఐలతోపాటు ఎస్సైలు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఏర్పాటు చేశారు.

**నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవో**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ నరసింహ, ఆర్డీవో వేణు మాదవ్ లు బుధవారం పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించి కమిషనర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు .నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థులను ఏమైనా ఇబ్బందులు కలిగాయని ఆరా తీశారు. నామినేషన్ కేంద్రాల్లో ఎలాంటి ఆస్వాకార్యాలు కలవకుండా సంబంధిత మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా పూర్తి చేయాలి



మిర్యాలగూడ, మేజర్ న్యూస్:రాష్ట్రంలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా పూర్తి చేసేందుకు అధికారులు అప్రమత్తతో విధులు నిర్వహించాలనిమిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలెంపాటి అన్నారు. మునిసిపల్ వార్డుల నామినేషన్ కేంద్రాలను బుధవారం మిర్యాలగూడ సబ్-కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్ నామినేషన్ కేంద్రంలో చేసిన ఏర్పాట్లు, హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్లకు అవసరమైన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ , తహశీల్దార్ పి.శ్రీనివాస్, డిఇఇ వెంకన్న, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి, మాస్టర్ ట్రైనర్ లు బాలు, గుడిపాటి కోటయ్య, ఒన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ లు నాగభూషణరావు, సోమనర్సయ్య ల పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# డా.బీ.ఆర్.అంబేద్కర్‌కు అవమానం అంటే ప్రజాస్వామ్యంపై దాడి

(మొదటిపేజీ తరువాయి)

అంబే ద్కర్‌పై జరిగిన అవమానకర చర్యలను తీవ్రంగా ఖండించారు. ఇది యాదృచ్ఛిక ఘటన కాదని సామాజిక విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాపాడటం అంటే కేవలం విగ్రహాలకు పూలమాలలు వేయడం కాదని ఆయన చూపిన రాజ్యాంగ మార్గాన్ని అమలు చేయడమేనని రెడపంగు స్పష్టం చేశారు. డా.అంబేద్కర్ అంటే ఒక చిత్ర పఠమో ఒక విగ్రహమో ఒక పుస్తకమో కాదని ఆయన ఈ దేశానికి వెన్నెముక అన్నారు ఆయనను అవమానించడం అంటే దళితులు, బహుజనులు మైనారిటీలు,పేదల గొంతు నొక్కే ప్రయత్నమే అని రెడపంగు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై చట్టప రమైన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ఆశయాలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.డా. బీ.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు ఈ దేశానికి దిశానిర్దేశంచేస్తున్న శాశ్వత సత్యాలు. వాటిని అవమానించే ప్రయత్నాలు ఎవరు చేసినా ప్రజాస్వామ్య శక్తులు మౌనంగా ఉండవని, అవసరమైతే ఉద్యమాల ద్వారానే సమాధానం ఇస్తామని ఆయన హెచ్చరించారు.

# హాలియా మున్సిపాలిటీలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**హాలియా, మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మున్సిపాలిటీ ఎన్నికల ఏర్పాట్లు నామినేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి చంద్రశేఖర్ పరిశీలించారు. మున్సిపల్ ఆవరణలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని హెల్ప్ డెస్క్ ను, రిటర్నింగ్ అధికారి గదిని , ఎన్నికల పంపిణీ కేంద్రం కౌంటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన నామినేషన్ స్వీకరణ ఓట్ల లెక్కింపు తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు సిబ్బందికి సూచనలు చేశారు, అనంతరం మీడియాతో మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీలో 12 వార్డులలో రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికల నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు, ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మార్వో రఘు,ఎంపీడీవో సుజాత తదితరులు పాల్గొన్నారు,

# మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పక్షాలు సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. మున్సిపాలిటీలలో నామినేషన్ వేసే జనరల్ అభ్యర్థులు డిపాజిట్ కింద 2500, ఎస్సీ ఎస్టీలు 1550, మున్సిపల్ కార్పొరేషన్ లో జనరల్ అభ్యర్థులు 5000, ఎస్సీ, ఎస్టీ, బీసీలు 2500 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని, కార్పొరేషన్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి లక్షల 50 వేల వరకు, మున్సిపాలిటీలో పోటీ చేసే అభ్యర్థులు లక్ష రూపా యల వరకు ఎన్నికలలో ఖర్చు చేసేందుకు అనుమతి ఉంటుందని తెలిపారు..పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు నామినేషన్లు ఉప సంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటించే లోపు ఏ,బి ఫారం లు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి తక్షణమే అమల్లోకి వచ్చినందున మున్సిపాలిటీలలో బ్యానర్లు ,హోర్డింగులు, జెండాల వంటి అన్నింటిని తొలగించడం జరిగిందని ,ఎఫ్ ఎస్ టి ,ఎస్ఎస్ టి బృందాలన్ని నిన్నటి నుండే రంగంలోకి దిగాయని ,ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎన్నికలు జరిగే ప్రాంతాలలోనే అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల ప్రచారం సందర్భంగా పాటించాల్సిన నియమ, నిబంధనలను తెలియజేశారు. అంతేకాక సోషల్ మీడియాలో వచ్చే నిరాధార వార్తలు నమ్మవద్దని, సమావేశాలు, తదితర వాటికి ముందే అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించకుండా సహకరించాలని కోరారు. కరపత్రాలు, పోస్టర్ల వంటివి ముద్రించే ముందే అనుమతితో పాటు ,ప్రింటర్, పబ్లిషర్ పేర్లు ప్రచురించాలన్నారు. ఫిబ్రవరి 9 వరకు ప్రచారం నిర్వహించుకోవచ్చని, పోలిం గ్ జరిగే 48 గంటల ముందు ఎలాంటి ప్రచారం ఉండదని, సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన అన్ని నియమనిబంధనలు తూచ, తప్పకుండా పాటించాలన్నారు. జిల్లాలో మిర్యాలగూడ, దేవరకొండ, నందికొండ, హాలియా, చిట్యాల, చండూరు మున్సిపాలిటీతో పాటు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కలుపుకొని 3 లక్షల 9 వేల 97 మంది ఓటర్లు ఉన్నారని ,162 వార్డులు, 475 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు కల్పించడం జరిగిందని, పోలింగ్ రోజున 100 మీటర్ల పరిధిలో బి ఎం ఎస్ ఎస్163వ సెక్షన్ అమల్లో ఉంటుందని, ఓటర్లను ప్రలోభ పెట్టే పనులు ఎవరు చేయకూడదని అన్నారు. ఫిబ్రవరి 13 న నిర్వహించే ఓట్ల లెక్కింపు సందర్భంగా అలాగే పోలింగ్ రోజున ఏజెంట్ నియామకానికి పేర్లను ముందే ఇవ్వాలన్నారు. జిల్లాకు జనరల్ అబ్జ ర్వర్ గా రాష్ట్ర ఎస్ సి ఆర్టీ డైరెక్టర్ రమేష్ ను రాష్ట్ర ఎన్నికల సంఘం నియమిం చడం జరిగిందని ,జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అందరు సహకరించాలని కోరారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 కి తెలియజేయాలని కలెక్టర్ కోరారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా నిర్వ హించడంలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని, ఎన్నికల సందర్భంగా రాజకీయపార్టీలు నామినేషన్ మొదలుకొని, కౌంటింగ్ వరకు అన్ని నియమ, నిబంధనలు తప్పకుండా పాటించాలని, ప్రచారానికి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, ర్యాలీలలో పాల్గొనేవారి సంఖ్య ,రూట్‌నుముందే పోలీసులకు తెలియజేయాలని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య వార్తలు నమ్మవద్దని, ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వహించేలా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ చాలా కాలం నుండి బిఎల్వో లుగా పని చేస్తున్న అంగన్వాడీలను బదిలీ చేయాలని ,నామినే షన్ కేంద్రాలలో ఎక్కువ మంది ఓటర్లు ఉన్నచోట హెల్ప్ డెస్క్ ల సంఖ్యను పెంచాలని, ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి జె. సైదిరెడ్డి, టిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, సిపిఐ నుండి నర్సిరెడ్డి, టిడిపి నుండి రఫీ ఏలు అన్నా రవి, బీఎస్పీ నుండి వి. యాదగిరి ,సిపిఎం నుండి రవీందర్, ఏఐఎంఐ ఎం నుండి మహమ్మద్ అబ్దుల్ మాలిక్, మహమ్మద్ రఫీయుద్దన్, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి యారా శ్రీను, అద్దంకి రవీందర్ హాజరు కాగా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, నల్గొండ అశోక్ రెడ్డి , హాజరయ్యారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

## సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్

**కనగల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఉన్నత పాఠశాల ను బుధవారం స్థానిక సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందివ్వాలి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యతోపాటు ,నాణ్యమైన భోజనం అందిస్తుందన్నారు. ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు ప్రభుత్వము ఉచితంగా అందిస్తుంది అన్నారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం భోజనం అందివ్వాలని అక్కడ ఉన్న వర్కర్లకు సూచించారు.

# దేవరకొండ ఖిల్లాను జిల్లాగా ప్రకటించాలి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ యేకుల రాజారావు



**దేవరకొండ, మేజర్ న్యూస్:** జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్న నేపథ్యంలో, ముందుగా మారుమూల గిరిజన ప్రాంత మైన దేవరకొండను జిల్లాగా ప్రకటించాలని బహుజన మేధావి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ యే కుల రాజారావు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఇప్పటికేఅభివృద్ధి చెందిన జిల్లాలను విభజించడంకన్నా, తీవ్ర వెనుకబాటుతనంతో ఉన్న దేవరకొండకు జిల్లా హోదా ఇవ్వడం సామాజిక న్యాయానికి నిదర్శనమవుతుందని ఆయన అన్నారు.దేవరకొండలో ఒక ప్రకటనలో బహుజన మేధావి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ యే కుల రాజారావు మాట్లాడుతూ, దేవరకొండప్రాంతం చారిత్రకంగా,భౌగోళికంగా, సాంస్కృతికంగా అత్యంత ప్రాధాన్యం కలిగినదైనా, ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు ఇప్పటికీ ఈ ప్రాంతానికి పూర్తిగా చేరలేదని, పద్మరాజుల పాలనలో దేవరకొండ ఖిల్లా పరిపాలనా, సైనిక కేంద్రంగా ఉన్నదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిహ్నంలో ఉన్న పూర్ణకుంభం కూడా దేవరకొండ ఖిల్లా నుంచే తీసుకొనబడినదని చారిత్రక నేపథ్యమున్న ఈ ప్రాంతం వాస్తవాలను గుర్తు చేశారు.దేవరకొండ పరిసర ప్రాంతాల్లో ఉన్న సమస్యలను ఆయన ప్రస్తావిస్తూ ఉన్నత విద్యా సంస్థల లేమి, ప్రభుత్వ వైద్య సదుపాయాల బలహీనత, ఆడపిల్లల విద్య మరియు భద్రత సమస్యలు, గిరిజన గ్రామాల్లో త్రాగునీరు, రవాణా, ఉపాధి, నివాస వసతుల కొరత తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. జిల్లా స్థాయి కార్యాలయాలు లేకపోవడం వల్ల ప్రజలు చిన్న పనులకైనా దూర పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ప్రస్తుతం దేవరకొండ నుంచి జిల్లా కేంద్రం నల్లగొండకు వెళ్లాలంటే సుమారు చందంపేట మండలం 160 కిలోమీటర్లు, డిండి మండలం ప్రజలు సుమారు 130 కిలోమీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితి ఉందని వివరించారు. ఈ విస్తారమైన దూరాల మధ్య ప్రజలకు సహాయపడే ఉప పరిపాలనా కేంద్రాలు లేకపోవడం వల్ల సమయం, డబ్బు రెండూ వృథా అవుతున్నాయని చెప్పారు."రంగారెడ్డి జిల్లా ఇప్పటికే హైదరాబాద్ సమీపంలో ఉండి అన్ని విధాలుగా అభివృద్ధి చెందింది. అలాంటి జిల్లాను విభజించే ముందు, వెనుకబడిన దేవరకొండను జిల్లాగా ప్రకటించడం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయానికి పెద్ద అడుగు వేయాలి" అని ఆయన కోరారు.తమ డిమాండ్‌ను న్యాయబద్ధంగా, రాజ్యాంగపరంగా సాధించుకుంటామని, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు దేవరకొండను జిల్లాగా ప్రకటించడానికి మద్దతు తెలపాలని కోరారు. ప్రభుత్వం స్పందించే వరకు దేవరకొండ జిల్లా సాధన ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# మిర్యాలగూడ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగర వేయాలి

## మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికలలో మిర్యాలగూడ గడ్డపై భారత రాష్ట్ర సమితి జెండా ఎగరవేయాలని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు లు అన్నారు. మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని సుందర్ నగర్ 18వ వార్డు కు చెందిన సుమారు 100 మంది కార్యకర్తలు పెద్ది శ్రీనివాస్ గౌడ్, గుంజ కొండల్ ,గోడిగా మల్లేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ మున్సిపాలిటీ సమన్వయకర్త, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సమక్షంలో బీఆర్?ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్?ఎస్ పార్టీ అభ్యర్థి వల్లంపట్ల వినోద్?, గుంజ శ్రీనివాస్, చింతకుంట్ల చాంద్, గుడుగుంట్ల కిషోర్, పందిరి అరుణ్, కుర్ర రాజు, దండెం మధు, పెంద్ర నాని, మడప సాయిరాం, అనుముల సైదులు, పెంద్ర అశోక్, పెంద్ర మహేష్, పెంద్ర ఉపేందర్, మేలగర కృష్ణకుమార్, మస్తాన్, నాగుల్ మీరా బీఆర్?ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకొని పార్టీలో చేరారు.

# మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ పాలనకు రెఫరండం: మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

**కోదాడ, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వానికి రిఫరెండంలాంటివని, ప్రజలపై జరుగుతున్న అన్యాయాలకు సమాధానం చెప్పే సమయం వచ్చిందని బీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం కోదాడలోని తన నివాసంలో మున్సిపాలిటీలోని బారాస కార్యకర్తలు మరియు పోటీ చేసే ఆశావాహుల తో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మొదలైన నాటి నుంచి పోలీస్ లాకప్ లు ఖూనీల కేంద్రాలుగా మారాయని, దళితులు, బలహీన వర్గాలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఒక్క రాజేష్ ఘటన కాదు,ఇలాంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని అన్నారు. కోదాడలో ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టడం నిత్యకృత్యంగా మారిందని ఆరోపించారు. కోదాడ ప్రజల కష్టాలు తెలిసిన బీఆర్ఎస్ నాయకులకే పాలన అప్పగించాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్?కు ఓటు వేయడం అంటే అవినీతి పాలనకు చెంపదెబ్బ కొట్టినట్లేనని అన్నారు. బీఆర్ఎస్ గెలిచి మున్సిపల్ ఛైర్మన్ పదవి కైవసం చేసుకుంటేనే కోదాడలో అభివృద్ధి, భద్రత, న్యాయం సాధ్యమవుతుందని చెప్పారు. ఈ ఎన్నికలు పదవుల కోసం కాదని, ప్రజల ఆత్మగౌరవం కోసం జరుగుతున్న పోరాటమని మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు పైడిమర్రి సత్యబాబు, పట్టణ అధ్యక్షుడు ఎస్కే నయీమ్, గట్ల కోటేశ్వరరావు, తుమ్మలపల్లి భాస్కర్,మేదర లలిత, కందుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకు లు అంబటి క్రిష్ణ,ఆడావత్ అశోక్ నాయక్ ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు పోచం రెడ్డి మోహన్ రెడ్డి, కన్నెకంటి నవీన్, గడ్డం గోపి, దూదిగాని పిచ్చయ్య లు ఆపార్టీకి రాజీనామా చేసి బుధవారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించారు.ఈ కార్య క్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధికి కృషి

## సర్పంచ్ సర్నాల నాగరాజు యాదవ్

మాడ్గులపల్లి, మేజర్ న్యూస్:



గ్రామంలో పారిశుధ్య పనులను మెరుగుపరిచి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టితో గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా తన వంతు కృషి చేస్తున్నట్లు కన్నేకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ సర్పంచ్ సర్నాల నాగరాజు యాదవ్ అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన పారిశుధ్య పనులనుఆయనపర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు సమయపాలన పాటించి గ్రామంలోని పారిశుధ్య పనులను పూర్తి చేయాలని సూచించారు.

# తొలిరోజు 6 నామినేషన్లు స్వీకరణ

చౌటుప్పల్, మేజర్ న్యూస్:



తెలంగాణ రాష్ట్ర రెండవ పుర సాధారణ ఎన్నికలు 2026లో భాగంగా చౌటుప్పల్ పురపాలకలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభంఅయ్యాయి. తొలి రోజు వివిధ వార్డులవారిగా 6 నామినేషన్లు ఎన్నికల అధికారులు స్వీకరించినట్లు పుర కమిషనర్ గుత్తా వెంకట్రాం రెడ్డి వెల్లడించారు.వీరిలో కాంగ్రెస్ నుంచి నలుగురు,భారాస నుంచి ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు తెలిపారు.ఎన్నికల నిబంధన మేరకు నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా, కొనసాగుతోందని అభ్యర్థులు ప్రవర్తన నియమావళిని పాటించాలని అధికారులు సూచించారు.

# తొలి రోజు నాలుగు నామినేషన్లు దాఖలు



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మునిసిపల్ ఎన్నికలు -2026 లో భాగంగా మిర్యాలగూడ మున్సిపాలిటీలో మొదటి రోజు నామినేషన్ లు దాఖలు అయ్యాయి .బుధవారం నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి ఒక సెట్, 26 వార్డు నుండి బిజెపి అభ్యర్థి పి. వెంకటేశ్వర్లు, 29 వ వార్డునుండి బిఆర్ఎస్ అభ్యర్థి దోనేటి సైదులు ఒక సెట్, 31వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి నల్లగంతుల నాగలక్ష్మి ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేయడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఆర్డీవో కు ఘన సన్మానం



**కోదాడ, మేజర్ న్యూస్:**విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే అధికారులకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీల చేతుల మీదుగా 'ఉత్తమ ఆర్డీవో' అవార్డు అందుకున్న సూర్యనారాయణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ సూర్యనారాయణ వంటి నిజాయితీ గల అధికారులు వ్యవస్థకు గర్వకారణమని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి అవార్డు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో వారు మరిన్ని ఉన్నతమైన పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘు వర ప్రసాద్ ,ఆర్థిక కార్యదర్శి వీరబాబు, సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు గడ్డం నర్సయ్య , పొట్టా జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన కందుకూరి లక్ష్మయ్య



**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీఎన్నికల్లో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటీ లో బుధవారం మొదటి నామినేషన్ ప్రక్రియ కొనసాగింది. 3వ వార్డ్ కు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందుకూరి లక్ష్మయ్య తొలి నామినేషన్ దాఖలు చేశారు.

## తొలి రోజు 9 నామినేషన్లు నమోదు

**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :** తిరుమలగిరి మున్సిపాలిటీ లో తొలి రోజు నామినేషన్ పర్వం మందకొండిగా సాగింది. మున్సిపాలిటీ లో బుధవారం మొత్తం 15 వార్డులకు బీజేపీ -4,కాంగ్రెస్ -3,బి ఆర్ ఎస్ -1,ఇండిపెండెంట్ -1 మొత్తం 9 నామినేషన్ లు వచ్చాయని రిటర్నింగ్ అధికారి మున్సిపాల్ కమిషనర్ రామ చంద్రరావు తెలిపారు.

## మొదటి రోజు నాలుగు నామినేషన్లు దాఖలు..

చండూర్, మేజర్ న్యూస్: మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మొదటిరోజు బుధవారం 4 నామినేషన్లు దాఖలు అయ్యాయి. కాంగ్రెస్ 1, జనసేన పార్టీ నుండి1, ఇండిపెండెంట్ ఇద్దరు చొప్పున మొత్తం నాలుగు నామినేషన్లు దాఖలు అయినట్లు చండూరు మున్సిపల్ కమిషనర్ మల్లేశం తెలిపారు.

## మొదటి రోజు ఒక నామినేషన్ దాఖలు

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా బుధవారం నామినేషన్లు ప్రారంభమయిన మొదటి రోజున మొత్తం 15 వార్డువార్డులకు గాను5 ఐదో వార్డులో ఒకటి బిఆర్ఎస్ నామినేషన్ దాఖలు అయ్యాయని మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు తెలిపారు.

## వాటర్ ట్యాంకుకు మెట్లు ఏర్పాటు చేయించిన సర్పంచ్..



**నూతనకల్,మేజర్ న్యూస్:**మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు గల మెట్లు దెబ్బతినడంతో శుభ్రం చేయడం వీలులేక పోవడంతో ఆ పాత మెట్లను తొలగించి కొత్త ఐరన్ మెట్లను గ్రామ సర్పంచ్ పాండవుల లింగయ్య బుధవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమం తప్పకుండా ట్యాంక్ ను శుభ్రం చేసి పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించే ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంట నరేష్, మౌనిక,లక్ష్మారెడ్డి,వెంకటాచారి, వీరన్న పాల్గొన్నారు.

## 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దుంపల కృష్ణారెడ్డి



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపాల్ ఎలక్షన్ సందర్బంగా బుధవారం నామినేషన్పర్వం కొనసాగింది. 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా దుంపల కృష్ణారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.

## మొదటి రోజు 1 నామినేషన్ దాఖలు

### నామినేషన్ల కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో, డీఎస్పీ.



**కోదాడ,మేజర్ న్యూస్:** కోదాడమున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ మొదటి రోజు బుధవారం పురపాలక కార్యాలయంలో 25 వార్డు నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా వేముల త్రివేణి మొట్టమొదటి నామినేషన్ను దాఖలు చేశారు. మొదటిరోజు ఒక నామినేషన్ దాఖలు అయినట్టు అధికారులు తెలిపారు. కాగా నామినేషన్ కేంద్రాలను ఆర్డీవో సూర్యనారాయణ రావు, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ తీరు, బందోబస్తు ఏర్పాట్లను వారు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అభ్యర్థులు, అనుచరుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నం దున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిబంధనల ప్రకారం నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. వారి వెంట సీఐ శివశంకర్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసీల్దార్ వాజిద్ తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పనిచేసిన సర్పంచ్



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** స్వచ్ఛభారత్ లో భాగంగా మండల కేంద్రంలో మెయిన్ రోడ్డుకు ఇరువైపున గల పేరుక కపోయిన దుబ్బ మట్టిని గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి తుంగతుర్తి సర్పంచ్ మల్లె పాక సాయిబాబా బుధవారం తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన దుబ్బ మట్టితో వాహనదారులకు మరియు పాదచారులకు చాలా ఇబ్బందిగా ఉండటం వలన ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ పట్టణంలో ఇటీవల మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ నివాసానికి ఈడబ్ల్యూఎస్ సొసైటీ వ్యవస్థాపకులు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ఆదేశాల మేరకు ఈడబ్ల్యూఎస్ సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ బహదూర్ బుధవారంరాజేష్ తల్లి లలితమ్మకు తక్షణ సహాయం కింద లక్ష రూపాయల చెక్కును అందజేశారు. రాజేష్ కుటుంబనికి భవిష్య త్తులో కూడా తమ సంస్థ ద్వారా అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు, అభాగ్యులకు తమ సంస్థ అండగా ఉంటుం దని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ట్రజరర్ కడమంచి సహదేవ్, ఈసీ మెంబర్లు మొహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, నరేష్, స్థానిక నాయకులు ఏపూరి రాజు, గంధం యాదగిరి, కుడుముల లక్ష్మీనారాయణ, కాంపాటి పుల్లయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మేధా హాస్పిటల్ ను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** శ్రీ మేధా హాస్పటల్లో ఆర్థో, స్కిన్‌కు సంబంధించిన వ్యాధులకు శ్రీ మేధా హాస్పిటల్ ను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ మేధా హాస్పిటల్ మేనేజ్మెంట్ చిర్ర మహేష్ అన్నారు. బుధవా రం సూర్యాపేట జిల్లా కేంద్రం కమల్ హాస్పిటల్ పక్కన శ్రీ మేధా హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా మాటా ్లడుతూ. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగార్జున, డాక్టర్ స్వరూప్ తేజ్, బిక్షపతి, వెంకట్ రెడ్డి, పరమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీత్యతండాలో దారుణం.. భార్య చేతిలో భర్త హతం

### ప్రియుడితో కలిసి భర్త రవి ని హతమార్చిన భార్య

మాడ్గులపల్లి, మేజర్ న్యూస్:





అక్రమ సంబంధానికి అడ్డుగా భావించిన భార్య ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన దారుణ సంఘటన మిర్యాలగూడ డివిజన్ మాడ్గులపల్లి మండలం సీత్యతండ గ్రామంలో చోటు చేసుకుంది . స్థానికులు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సీత్యతండ గ్రామపంచాయతీ కి చెందిన రమావత్ రవి(32)వేములపల్లి మండలం సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. రవి భార్య రమావత్ లక్ష్మి వివాహేతర సంబంధం పెట్టు కోవడంతో విషయం తెలిసిన భర్త రవి పలుమార్లు మందలించడం జరిగింది. అయిన ప్పటికీ భార్య ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో భార్యాభర్తల మధ్యతరచూగొడవలుజరుగుతుండేవి. ఈక్రమంలోనేమిర్యాల గూడ మున్సిపాలిటీ పరిధి లోని ఏడు కోట్ల తండాలో తల్లి దండ్రుల వద్ద ఉన్న తన భార్య దగ్గరకు వెళ్లగా మంగళవారం భార్యా భర్తల నడుమ గొడవ జరిగి రవి రాత్రికి తిరిగి సీత్యతండకు రావడం జరిగింది. దీనిని మనసులో పెట్టుకున్న రవి భార్య లక్ష్మి తన అక్రమ సంబంధానికి ఎప్పుడు అడ్డుగానే ఉంటాడని భావనతో ప్రియుడుతో కలిసి అర్ధరాత్రి సీత్యతండ గ్రామంలోని తన నివాసంలో నిద్రిస్తున్న భర్తను ప్రియుడితో కలిసి హతమార్చింది. అనంతరం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ లో పోలీసుల ముందు లొంగిపోయింది. మృతుడి తండ్రి రమావత్ లక్ష్మా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శవ పంచనామ చేసి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి రమావత్ ప్రేమ్ కుమార్, రమావత్ రాంబాబు అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. అక్రమ సంబంధం పెట్టుకొని ప్రియుడితో కలిసి అభం శుభం తెలియని రమావత్ రవి ని దారుణంగా హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని తండవాసులు డిమాండ్ చేశారు.

**రవి మృతి పట్ల పలువురు సంతాపం..**

వేములపల్లి మండలం సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న మాడ్గులపల్లి మండలం సీత్యతండ గ్రామానికి చెందిన రమావత్ రవి32 మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్ రాయరపు ఉమాదేవి వెంకన్న, ఉప సర్పంచ్ సైదా నాయక్, మాజీ సర్పంచ్ రమావత్ సుధాకర్, వాంకుడోతు శ్రీను నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సల్కునూరు, వేములపల్లి, మాజీ చైర్మన్ లు గడ్డం స్వురథ రెడ్డి, జేరిపోతుల రాములు గౌడ్, ఎంపీపీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, సహకార సంఘం సీఈఓ ఆకిటినరేష్ తో పాటు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

## మాజీ ఎంపీపీకి నివాళులు

**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ ముద్దం అండాలు మృతి చెందడంతో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ మదాసు చంద్రశేఖర్, కాంగ్రెస్పార్టీసీనియర్ నాయకులు

# ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలు చేస్తాం:ఎస్పి నరసింహ

**సూర్యాపేట, క్రైం, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా బుధ వారం సూర్యాపేట పట్టణ మున్సిపాలిటీ భవణంలో ఏర్పాటు చేసిన నామి నేషన్ల కేంద్రాల వద్ద అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియను ఎస్పి నరసింహ ఐపిఎస్ పరిశీలించి. బందోబస్తు పర్యవేక్షణ చేసినారు. నామినేషన్ కేంద్రాలు పూర్తి సీసీ కెమెరాల నిఘాలో ఉన్నాయి అన్నారు. ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం, పోలీస్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిరంతరంగా తనిఖీలు నిర్వహిస్తాం, ఎలాంటి ప్రలోభాలకు లేకుండా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వి నియోగం చేసుకునేలా భద్రత కల్పిస్తాం. పోలింగ్ కేంద్రాల వద్ద నిభంద నలు అమలు చేస్తున్నాం, 100 మీటర్ల పరిధిలో బారికేడింగ్ ఏర్పాటు చేశాము, పోలింగ్ కేంద్రాల పరిధిలో గుంపులుగా చేరవద్దు, 144 సెక్షన్ అమలులో ఉన్నది, ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 చెక్ పోస్ట్ లు, తనిఖీ టీమ్స్ ఉంటాయి, రూ.50 వేలకు మించి తీసుకువెళ్ళవద్దు అని కోరారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియ మావళికి లోబడి నడుచుకోవాలి, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందస్తుగా రూ.5 లక్షల వరకు బైండోవర్ చేస్తున్నాము, బైండోవర్ నిభందనలు ఉల్లంఘిస్తే పూచీ నగదును రూ.5 లక్షలు జరిమానా కట్టిస్తాం



అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ ఐపీఎస్ వెంట స్థానిక ఆర్డీవో వేణు మాధవ్, డిఎస్పీ ప్రసన్న కుమార్, ఎమ్మార్వో కృష్ణయ్య, ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, మున్సిపల్ కమీషనర్ హనుమంత రెడ్డి, పోలింగ్ నామినేషన్ పరిశీలన అధికారులు ఉన్నారు.

# రాజేష్ మృతికి మాపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదం

**కర్ల రాజేష్ మృతి బాధాకరం**
**రాజేష్ కుటుంబానికి వ్యక్తిగతంగా, పార్టీ,ప్రభుత్వపరంగా ఆదుకుంటాం: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.**

**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడకు చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి తను ఎంతో బాధించిందని, ఆయన మృతికి మాకు, కాంగ్రెస్ పార్టీకి ఏమి సంబంధం లేదని ఆయనను ఆకుటుంబాన్ని వ్యక్తిగతంగాపార్టీ పరంగా ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాత ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో జరిగిన పట్టణ కార్యకరల సమావేశంలో మాట్లాడారు. మాపై ఆరోపణలు చేస్తున్న వ్యక్తి గురించి మాట్లాడాలంటే అసహ్యంగా ఉందని, గత ఐదు సంవత్సరాలలో ఆ వ్యక్తి వలన బాధపడని హింసపడని వర్గం ఉన్నదా అది అంతా ప్రజలకు తెలియదా అన్నారు. నియోజకవర్గంలో దళితుల పట్ల ఎంత నిరంకుశంగా వ్యవహరించాడో,దళితులకు వచ్చిన పథకాలలో దోచుకున్న విషయాన్ని దళితులు మర్చిపోలేదు అన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రాజేష్ కుటుం బాన్ని పరామర్శించి ఆదుకుంటామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.



మాపై ఆ వ్యక్తి చేస్తున్న ఆరోపణలను తిప్పి కొట్టాలని పార్టీ శ్రేణులకు ఆదేశిం చారు. ఆ వ్యక్తి పేరు ఎత్తాలన్నా,అతని గురించి మాట్లాడాలన్నా తన స్థాయి కి తగదని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,రాష్ట్ర వాచ్ బోర్డు వైస్ చైర్మన్ ఎం ఏ జబ్బర్, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచు లు ఏర్నేని వెంకటరత్నం బాబు, పారా సీతయ్య,అల్తాఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ధర్వేశిపురం ఎల్లమ్మకు వైభవంగా బోనాలు




**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో బుధవారం భక్తుల సందడి నెలకొన్నది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ముందు కొబ్బరికాయలు కొట్టి మొక్కలు సమర్పించుకున్నారు. మరి కొంతమంది భక్తులు బోనాలతో వచ్చి డప్పు చప్పుల నడుమ ఆలయ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి ఇష్టమై నైవేద్యం సమర్పించారు. చీర సరే ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు నెరవేరాలని వేప చెట్టుకు ముడుపులు కట్టి మొక్కులు సమర్పించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం అంతా భక్త జనసంద్రమై పొలాలంగా మారింది. భక్తులు నూతనంగా కొనుగోలు చేసిన వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో అర్చక స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు "ధ్యానం" పట్ల అవగాహన



**కోదాడ, మేజర్ న్యూస్:**కోదాడ పట్టణంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ధ్యానం పట్ల అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సర్టిఫైడ్ యోగ, ధ్యానం గైడ్ మాస్టర్ పాటి మహేందర్ రెడ్డి విద్యార్థులకు ధ్యానం జానం చేసే పద్ధతి, కలిగే ఉపయోగాలను తెలియజేసినారు. శ్వాస మీద ధ్యాస ఉంచడమే ధ్యానం. ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత కలుగుతుంది శారీరక వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది, మనసు పట్ల మనిషికి నియంత్రణ ఏర్పడుతుంది, మనసుకు ఇచ్చే శిక్షణ ధ్యానం అని తెలిపినారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ధ్యానం చేయడం ద్వారా చదివిన విషయాలు జ్ఞాపకశక్తి పెరుగుతుంది, పరీక్షల సమ యంలో కొద్ది సమయం మెడిటేషన్ చేయడం ద్వారా ఒత్తిడి తగ్గుతుంది అని, జ్ఞాపక శక్తితో పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి తోడ్పడు తుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కం డేయ, ఉపాధ్యాయులు వీర బ్రహ్మచారి ,వేణుకుమార్, సైదులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం

కోదాడ ,మేజర్ న్యూస్: కోదాడ పట్టణంలోనిపిఎం కోదాడ పట్టణంలోనిశ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో బుధవారం నుండి పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ అదనపు తరగతుల సమయంలో అల్పాహారం కార్యక్రమాన్ని కోదాడ మండల విద్యాధికారి ఎండి . సలీం షరీఫ్ ప్రారంభించడం జరిగింది. పరీక్షల సమయంలో విద్యార్థులు సాయంత్రం పూట అదనపు తరగతులలో పరీక్షలకు సిద్ధం కావటానికి పిఎంశ్రీ కార్యక్రమంలో భాగంగా రోజుకొక రకం సమతుల పోషక విలువలు లభించే అల్పా హా రం అందించడం జరుగుతుందని తెలిపినారు. విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఇష్టం తో కష్టపడి చదివి పది పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు లింగయ్య, రామకృష్ణ, ఖాజామీయా, కళ్యాణి, కనకమ్మ ,సైదయ్య, బడుగుల సైదులు పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలు చేయాలి



**నూతనకల్,మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను యధావిధిగా అమలు చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు.ఆ చట్టం పేరును మార్చడాన్ని విరమించుకోవాలని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని,విత్తన చట్టం ,విద్యుత్ సవరణ చట్టం లను రద్దు చేయాలని ఎంపీడీవో సునీత కు ఐఫ్ టి యు, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో బుధవారం మెమొరాండం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రాజ్యాం గంలోని వివిధ సెక్షన్ లను ప్రజల కోసం రూపొందించబడిన చట్టాలను ఒక్కొక్కటిని సవరిస్తూ పెట్టుబడుదారులకు,కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మారుస్తుందని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేద ప్రజలకు దూరం చేస్తుందని విమర్శించారు.దీనికి క్రమంగా కేటాయింపులు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బడ్జెట్ ను కేటాయించాలనడం దుర్మార్గం అన్నారు.విత్తన చట్టంలో నకిలీ, నాశన విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే సెక్షన్ లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు.విత్తన ఉత్పత్తి రైతుల రక్షణకు ప్రత్యేక నిబంధనలు లేవని ఇది తీవ్రమైన లోపం అని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నో ఏళ్ల నుండి పోరాటం చేసి సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చారని అన్నారు.ఈ చట్టాల రద్దు కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు దగ్గుల మల్లయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు సామ నర్సిరెడ్డి,పిడమర్తి అంజయ్య,ముండ్ల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ లేకుండా చికిత్సను అందించిన మలక్ పేట వైద్య బృందం




**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్** :సూర్యాపేట వాసికి హైదరాబాద్ మలక్ పేట యశోద ఆసుపత్రిలో ఆపరేషన్ లేకుండా చికిత్సను అందించామని గ్యాస్ట్రో లజిస్ట్, హెపటాలజిస్ట్, డాక్టర్ నున్సావత్ కిషన్ అన్నారు. బుధవారం స్థానిక భాస్కర్ ఇన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి కి చెందిన కొణిదల ధనలక్ష్మి (63 సంవత్సరాలు) ఆహారం మింగడం లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆమె ఎన్నో హాస్పటల్లో తిరిగిన ఆమెకు పరిష్కారం దొరకలేదని అన్నారు. అనంతరం మా హాస్పిటల్ ను సంప్రదించారని అన్నారు. అన్నవాహిక కదలిక సమస్యలు మొదట్లో గుర్తించకపోవడం వలన పోషక లోపం బరువు తగ్గడం లాంటివి అవుతున్నాయని అన్నారు.పేరు ఓరల్ ఎండోస్కోపీ మ్యోటోమీ అనే ఆధునిక ఎండోస్కోపీ విధానంతో వృద్ధ మహిళలకు ఆపరేషన్ లేకుండా చికిత్స అందించి విజయవంతం చేశామని అన్నారు. 24 గంటలు క్రిటికల్ కేర్, వైద్య సేవలు అందించడంలో యశోద హాస్పిటల్ నిరంతరం ముందంజలో ఉంటుందని అన్నారు. ఇలాంటి సమస్యలు లక్షల్లో ఒకరికి జరుగుతూ ఉంటాయని అన్నారు. కేవలం ఈ చికిత్సను ఒక్క రోజుల్లోనే చేసి మరుసటి రోజు మామూలుగానే ఉన్నారని అన్నారు. ప్రతి జబ్బుకు పరిష్కారం ఉంటుందని అన్నారు. రెండు సంవత్సరాల్లో 50 ఆపరేషన్లు లేకుండా చికిత్సలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలక్ పేట అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ చిదుర శ్రీనివాస్, ఏ వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజు తొమ్మిది నామినేషన్లు

**చిట్యాల,మేజర్ న్యూస్:**

చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా బుధవారం నామినేషన్లు ప్రారంభమయిన మొదటి రోజున మొత్తం 12 వార్డులకు 9 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో బిఆర్ఎస్ పార్టీ నుండి 1 , 5,6, ,7, 9, 10, 12 వార్డులలో ఏడు నామినేషన్లు , సిపిఐ పార్టీ నుండి రెండవ వార్డుకు 1, బిజెపి పార్టీ నుండి ఆరో వార్డుకు 1 నామినేషన్లు దాఖలు అయ్యాయని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను తెలిపారు.

# నాగార్జునసాగర్ నేతలకు అచ్చొచ్చిన అభంగాపురం

**మిర్యాలగూడ(మాడ్గులపల్లి), మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం అంగంగాపురం గ్రామానికి ప్రత్యేక స్థానంఉంది. అక్షర క్రమం తో పాటు ఇక్కడ నుంచి ప్రచారం ప్రారంభించిన నేతలకు విజయం వరిస్తుందని నమ్మకంతో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో జరిగే ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు మొట్టమొదటిసారి అభంగాపురం గ్రామంలో పూజలు చేసిన అనంతరం ప్రచారాన్ని ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుంది. అలాంటిగుర్తింపు పొందిన గ్రామం గెలిచిన రాజకీయ నాయకుల నిర్లక్ష్యానికి సజీవ సాక్షిగా నిలిచి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. గత 6 నెలలుగా మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ కారణంగా గ్రామంలో ప్రజలకు త్రాగునీరు అందని పరిస్థితి నెలకొని ఉంది. ఇంటింటికి ఏర్పాటుచేసిన నల్లాల ద్వారా త్రాగునీరు రాకపోవడంతో ప్రజలు త్రాగునీటి కోసం ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి కొనుగోలు చేయాల్సి వస్తుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామంలోమురుగునీటి మళ్లింపు కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రధాన వీధులలో మురుగునీరు ప్రవహిస్తుంది. గతంలో నిర్మాణం చేపట్టిన మురుగునీటి మళ్లింపు కాలువలలో పేరుకుపోయిన వ్యర్థాలను తీయకపోవడంతో గురువు నీటి కాలంలో ధ్వంసమై వీధులలోకి నీరు వస్తుందని మొరిగినీటిలో దోమలు వృద్ధి చెంది అవి కుట్టడంతో అనారోగ్యాలకు గురవుతున్నామని పలువురు గ్రామ





మహిళలు గొప్పతున్నారు. గ్రామంలో విపరీతంగా చేరిన కోతుల బెడదను నివారించేందుకు గాను గ్రామంలోని ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి ఒక్కరికి రూ.1000 వసూలు చేసేందుకు సిద్ధమై వసూళ్లను చేస్తున్న గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామంలో ప్రధాన సమస్య అయిన త్రాగునీరు, పారిశుద్ధ్య పనులను మెరుగుపరచడం పై దృష్టి సారించడం లేదని గ్రామ ప్రజలుగుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రభుత్వం అందరికీ అచ్చొచ్చిన ఆబంగాపురం గ్రామ అభివృద్ధి పై దృష్టి సారించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర గొప్పది




**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర గొప్పదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శీతాకాలం ప్రత్యేకశిబిరం మాధవరాయనిగూడెంలో బుధవారం ముగిసింది.వారం రోజులు పాటు జరిగిన ప్రత్యేక శిబిరంలో ఓటు హక్కు ప్రాధాన్యత, ఎయిడ్స్ మీద అవగాహన, సిపిఆర్ వంటి అంశాలపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. క్రీడలు, సంస్కృతిక పోటీల్లో గెలుపొందిన వాలంటీర్లకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బాలరాజు నాగార్జున చంద్యా కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్యవివాహాల విముక్తికి భారత్ వంద రోజుల కార్యచరణ ప్రణాళిక




**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః** నేరేడుచర్ల మండలపరిధిలో జానాలదిన్న గ్రామ పంచాయతీలో బాల్యవివాహాలని అరికడదాం ఆడపిల్లని ఎదగనిద్దాం లైంగిక నేరాల నుండి ఆడ పిల్లలను రక్షిద్దాం అనే కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శి వర్యా నాయక్ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ ఆడపిల్లలకు కనీస వయసు ఆరోగ్యం విద్య మానసిక స్థితి పట్ల తల్లిదండ్రులు సమాజం కనీస అవగాహన ఉండాలని అట్టి విషయంలో తల్లిదండ్రులు పాత్ర గొప్పదని లైంగిక వేధింపుల నుండి మరియు పిల్లల అశ్లీలత వంటి నేరాల నుండి 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలను నిరోధించడానికి 2012 సంవత్సరంలో పార్లమెంటు ఫోక్సో చట్టాన్ని రూపొందించిందని. మహిళా,శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ చట్టం రూపొందించబడిందని ఈ చట్టం లింగతంగా ఉంటుందని అలాగే పిల్లలపై జరిగే లైంగిక నేరాలని ఈ చట్టం ప్రత్యేక న్యాయస్థానం వివరిస్తుందని వారు జానాలదిన్న గ్రామస్తులకి నిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఉపసర్పంచ్ వార్డ్ నెంబర్లు అంగన్వాడి టీచర్ బహుజన సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 29 నుండి సీఎం కప్ క్రీడల సెలక్షన్స్



**పాలకీడు, మేజర్ న్యూస్ః** పాలకీడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ 2025 - 26 క్రీడా పోటీలకు సంబంధించి మండల స్థాయి సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు సీఎం కప్ 2025-26 పాలకీడు మండల కన్వీనర్, మండల ఎంపీడీవో జి. లక్ష్మి, , సీఎం కప్ సభ్యుడు, మండల విద్యాధికారి ఈ. కాటయ్య ఒక ప్రకటనలో తెలిపారు,ఈనెల 29న మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్ క్రీడల సెలక్షన్స్. అలాగే 31న ఖో-ఖో, యోగ, అథ్లెటిక్స్ క్రీడల సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు,ఎంపికైన క్రీడాకారులు హుజూర్నగర్ నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు,గ్రామ పంచాయతీ స్థాయిలో సీఎం కప్ 2025-26 వెబ్సైట్లో రిజిస్ట్రేషన్చేసుకున్న క్రీడాకారులకేఈ సెలక్షన్స్లోపాల్గొనే అర్హతఉంటుందని అన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**చింతలపాలెం మేజర్ న్యూస్:** చింతలపాలెం మండలంలోని గుడి మల్కాపురం సబ్ స్టేషన్ పరిధిలో ఈ రోజు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.సబ్ స్టేషన్ నుండి వెళ్లే 11 కేవీ తమ్మారం ఫీడర్ (నెమలి పూరి వైపు ఉన్న లైన్లు) మరియు 11 కేవీ ప్రాజెక్ట్ ఫీడర్ (ప్రాజెక్ట్ సైడ్ కాలనీ) పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వెల్లడించారు.సోలార్ కొత్త 11 కేవీ లైన్ ఏర్పాటు పనుల నేపథ్యంలో ఈ విద్యుత్ నిలిపివేత జరుగుతున్నట్లు విద్యుత్ ఏఈ సైదయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

## 31న మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

**మునగాల, మేజర్ న్యూస్:** ఈనెల 31 వ తారీకు నా మునగాల మండల స్థాయి సీఎం కప్ క్రీడలు ప్రారంభం అవుతాయని మండల అభివృద్ధి అధికారి దీన్ దయాల్ రమేష్,మండల విద్యాధికారి పి.వెంకటేశ్వర్లు బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న ఈ పోటీలకు క్రీడాకారులు ఉదయం 10 గంటల వరకు పేరు నమోదు చేసుకోవాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎండి. అజమ్ బాబా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వెదిరె పూలమ్మ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మౌలిక వసతుల కల్పనకు వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయమని మండల అభివృద్ధి అధికారి గంగుల యుగేందర్ రెడ్డి అన్నారు.బుదవారం మండలంలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల సౌకర్యార్థం మధ్యాహ్న భోజనం చేసేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్ ను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా డైనింగ్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. డైనింగ్ హాల్ నిర్మాణానికివెదిరె పూలమ్మ ఫౌండేషన్ తరఫున రూ. 90,000/-,గోలి అనిల్ కుటుంబ సభ్యులు రూ. 10,000/-ఆర్థిక సహకారం అందించిన మరువలేనివి.అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీడిమడ్ల నిర్మల దశరథ,ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి,మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ మేకల విజయ భాస్కర్,ఏఎపి చైర్మన్ మొగుదాల శ్యామల, పంచాయతీ కార్యదర్శి స్వామి , పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బాలరాజు ,ఉపాధ్యాయ బృందం, వార్డు సభ్యులు జీడిమడ్ల మౌనిక, బోయపర్తి ప్రసాద్, సూర సురేష్, గ్రామస్తులు జీడిమడ్ల మల్లేష్, జీడిమడ్ల దశరథ, సంకు శంకర్, బోయపర్తి గణేష్, జీడిమడ్ల సైదులు, అన్యాలపు అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన మేరీ మదర్ స్కూల్ బస్ - తృటిలో తప్పిన భారీ ప్రమాదం



**నాగారం, మేజర్ న్యూస్:**నాగారం మండలంలో గల మేరీ మదర్ స్కూల్ పేరబోయిన గూడెం,నర్సింహులగూడెం నుండి రోజు మాదిరిగా విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్తుండగా అదుపు తప్పి గుంటలోకి దూసుకెళ్లింది.అదృష్టం బాగుండి తృటిలో ప్రమాదం తప్పింది.ఒక్క సారిగా విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు.ఆయా గ్రామస్థులు,విద్యార్థులు తల్లి తండ్రులు మాట్లాడుతూ రోడ్డు గుంటలుగా ఉండి డ్రైవర్ నిత్యం బస్సును అతివేగంగా నడుపుతుంటాడని అందువల్లే బస్సు అదుపు తప్పిందని తెలిపారు.రోడ్డు వేయించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.పేరబోయినగూడెం,నర్సింహుల గూడెం గ్రామాలకు వెళ్ళే దారి ఇది వరకు ఇసుక లారీలు నిత్యం నడవడం వలన రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది.గర్భిణి స్త్రీలు,విద్యార్థులు,ఆయా గ్రామ ప్రజలు ఆ దారి వెంట ప్రయాణించాలంటే సవాలుగా మారిందని కాబట్టి అధికారులు,స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి రోడ్డు వేయించాలని కోరారు.

## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః** టిఆర్పి కౌన్సిలర్ అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టే జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం టిఆర్పి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అగ్రకులాల పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ లో బడుగు బలహీన వర్గాలను ఎప్పటికప్పుడు మోసం చేస్తూ వస్తున్నాయని తీవ్ర విమర్శలు చేశారు. సూర్యాపేట మున్సిపాలిటీలో 48 వార్డు లో టిఆర్పి కాంగ్రెస్ అభ్యర్థులు గా పోటీ చేసి గెలవాలని అన్నారు. సూర్యాపేట ప్రజలు మున్సిపాలిటీ ఎన్నికల్లో రాజ్యాధికార పార్టీకి చెందిన కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, మహిళా అధ్యక్షు రాలు కొన్నె మంజుల , కార్యదర్శి నారాయణదాసు కవిత, మహిళా ఉపాధ్యక్షురాలు కవిత, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు,కార్యదర్శి ఏశబోయిన మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్స్ సబ్జెక్టు పట్ల మరింత ఆసక్తిని పెంచుకోవాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్:** ప్రపంచ దేశాల అభివృద్ధి కి కీలకమైన పాత్ర సైన్స్ వహిస్తుందని, విద్యార్థులు సైన్స్ సబ్జెక్టు పట్ల మరింత ఆసక్తిని పెంచుకోవాలని జెడ్ పి హెచ్ ఎస్ చింతపల్లి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సపావట్ .కిషన్ లాల్ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫోరమ్ ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి భౌతిక రసాయనశాస్త్ర టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూఈ పోటీ ప్రపంచంలో ప్రతిభా పరీక్షలు విద్యార్థుల నైపుణ్యాన్ని అంచనా వేయడానికి ఎంతగానో తోడ్పడతాయని, విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తే తప్పకుండా విజయం సాధించగలరన్నారు . ఈ సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కిషన్ లాల్ ఫిజికల్ సైన్స్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ ర్యాంక్ సాధించిన జెడ్పిహెచ్ఎస్ కుర్మపల్లి పదవ తరగతి విద్యార్థి వారాల .చరణ్, ద్వితీయ ర్యాంక్ సాధించిన జడ్.పి.హెచ్.ఎస్ వింజమూరు 10 వ తరగతి విద్యార్థిని తేజస్వినిలకు ప్రశంసా పత్రములను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ పి ఎస్ టి చింతపల్లి మండల కోఆర్డినేటర్స్ కె.కృష్ణా రెడ్డి, ఎస్. నారాయణ,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం .అనంతరెడ్డి,విడియాల .శ్రీనివాస్,, మల్లేశ్వరీ, సంధ్యారాణి, కె.జగ్రామ్, అమీర్ అలీ, ఉషారాణి, పాల్గొన్నారు.

## సెలవు రోజులలో క్లాసులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో స్పెషల్ క్లాసుల పేరుతో సెలవు రోజులలో కూడా క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారిపైన తగిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చింతపల్లి మండల విద్యాధికారి కి వినతిపత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్. శంశోద్దిన్ మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన సాంకేతిక విద్యను అందించాలని అన్నారు. తక్షణమే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై అధికారులు తగిన చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ .జావిద్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం కొండపాకని గూడెం గ్రామానికి చెందిన గుండ్లపల్లి సుజాత కు మంజూరైన 22,500/- సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె భర్త బాల నర్సింహకు అందజేశారు. కార్యక్రమంలో తిరుగుడు నాగేష్ యాదవ్, జీడిమెట్ల చలపతి రెడ్డి,సామ అంజిరెడ్డి, మారంకొండల్ రెడ్డి, మామిడి సుధాకర్ రెడ్డి, మేక రమేష్ రెడ్డి, దాసరి శివరాజు,మహమ్మద్ రహీం ఖాన్,నూర్ మొహమ్మద్, పాల్గొన్నారు.

## కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**చిట్యాల,మేజర్ న్యూస్:**బిఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం రోజున కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లను వ్యక్తిగతంగా విమర్శిస్తూ నిర్వహించిన స్కిట్ ను తీవ్రంగా ఖండిస్తూ చిట్యాల మండలంలోని పిట్టంపల్లి రోడ్డు వద్ద నకిరేకల్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నకిరేకల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వాళ్లు వ్యక్తిగత విమర్శలు మానుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోలీ మహేష్ ,నారగోని నాగరాజు, దామనూరు పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పోషకాహారం పంపిణీ



**నూతనకల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బక్కహేమ్లా తండా గ్రామ పంచాయతీలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు,గర్భిణీలకు, బాలింతలకు ఇచ్చే పోషకాహారాన్ని సర్పంచ్ గుగులోతు కృష్ణ నాయక్ బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకున్నట్లయితే వారి ఎదుగుదల మంచిగా ఉంటుందని, గర్భిణీలు తీసుకున్నట్లయితే తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.అంగన్వాడి టీచర్లను, ఆయాలను అంగన్వాడికి వచ్చే పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గడ్డమీద శ్రీనాథ్, అంగన్వాడి టీచర్లు మూడ్ నీల,పాతులోతు ఇందిరా,ఆయాలు పాతులోతు ధర్లీ,రాజ్జి, గర్భిణీ స్త్రీలు,బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**కట్టంగూర్, మేజర్ న్యూస్:**విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకొని కొత్త విషయాలను నేర్చుకునే విధంగా వారికి తర్ఫీదు ఇవ్వాలని మండల విద్యాధికారి అంబటి అంజయ్య అన్నారు. ఫిబ్రవరి 2026లో నిర్వహించనున్న జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకొని, మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కట్టంగూర్ ఆవరణలో నిర్వహించారు.ఫిజికల్ సైన్స్ టీచర్ల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో మండల స్థాయిలో ప్రథమ బహుమతిను జి. వరుణ్ తేజ్ (జెడ్పిహెచ్ఎస్, కట్టంగూర్) సాధించారు.ద్వితీయ స్థానంను వి. వర్షిని (జెడ్పిహెచ్ఎస్, కట్టంగూర్), డి. రిషిత (జెడ్పిహెచ్ఎస్, చెరువుఅన్నారం) సాధించారు.మండల స్థాయిలో గెలు పొందిన ఈ విద్యార్థులకు జనవరి 31న జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు శ్రీమతి వాణి, శ్రీమతి తేజస్విని, కోటి లింగయ్య, బర్ల చిన్న చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండా చూడాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్:** తీదేడు గ్రామంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ ఉలుపాల .స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడాలని తహశీల్దార్ కి ఫిర్యాదు చేశారు?.ఈ సందర్భంగా మాటా్లడుతూ... గ్రామంలోని ప్రభుత్వ భూమి గ్రామ నర్సరీ మరియు గ్రామ అవసరాల కోసం కేటాయించాలని అన్నారు.తీదేడు సర్వే నెంబర్ 3/61/ఆ లో 20 గుంటల భూమి నాకు ఉందని 24 సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీ తరుపున వేసిన బోరు మరియు పైపులైను చుట్టూ కడీలు నాటి భూమిని ఇప్పుడు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ భోరు ఉన్న భూమి నాదని కబ్జా చేయడం సమంజసం కాదన్నారు.అడ్డదారిలో ప్రభుత్వ భూమిని పోజిషన్ సర్టిఫికెట్ లేకున్నా పాసు పుస్తకం సంపాదించుకొని ప్రభుత్వం భూమి ఎక్కడ కాలిగా ఉంటే అక్కడ కబ్జా చేసుకోని ఇతరులపై దౌర్జన్యానికి పాలు పడుతున్న దాసరి .మారయ్య పై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన. వెంకటయ్య యాదవ్, వార్డు సభ్యులు మాదగోని .కృష్ణ గౌడ్,బొడ్డు .పార్వతమ్మ,గంటెల. అలివేలు సోమయ్య,రెడ్డి పద్మ పరమేష్,శివర్ల .పర్వతాలు, గ్రామస్తులు మగ్రు. రామారావు,సోనగంటి. గొవర్ధనాచారి,మగ్రు. శ్రీనివాస రావు, కాయితి .బచ్చిరెడ్డి,వీరమల్ల. వెంకటయ్య,వీరమల్ల. సత్తయ్య,వీరమల్ల జగదీష్, కాయితి. బుచ్చిరెడ్డి,సిమర్ల. శ్రీను యాదవ్,మెండె. రాములు ఉన్నారు.

## మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్



**చిట్యాల,మేజర్ న్యూస్:** ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో చిట్యాల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బుధవారం మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ స్థానం నేరడ గ్రామానికి చెందిన మిరియాల సంయుక్త, రెండవ స్థానం పెద్దకోపర్తి గ్రామానికి చెందిన బత్తుల శశాంక్ ఎంపికయ్యారు. మండల విద్యాధికారి సైదా నాయక్ సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, ఏషమల్ల నాగయ్య ,యశోదర రెడ్డి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## క్రీడాకారులు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:** క్రీడాకారులు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నిర్వహిస్తున్నటువంటి సీఎం కప్ క్రీడా పోటీలు కబడ్డీ, కోకో,వాలీబాల్ అథ్లెటిక్స్ అంశాలలో క్రీడలు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి మండల ఎంఈఓ,ఎమ్మార్వో, ఎస్సై మునుగోడు మండల స్పెషల్ ఆఫీసర్ వివిధ శాఖల అధికారులు హాజరావుతున్నారనీ తెలిపారు. మునుగోడు మండలంలోని సీఎం కప్పు టోర్నమెంట్ కి హాజరు కావలసినటువంటి క్లస్టర్లుచల్మెడ ,కొరటికల్ , కొంపల్లి, పులిపలుపుల,పలివెల మునుగోడు గ్రామాలని,ఎంపికైన క్రీడాకారులు నల్లగొండ నియోజక వర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.క్రీడాకారులు అందరూ ఉదయం 9 గంటలకు మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు హాజరుకావాలని ఇతర వివరాలకు ఫిజికల్ డైరెక్టర్ ఎన్ విద్యాసాగర్ 99669 89210 సంప్రదించాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ నుండి నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచులు ,పాలకవర్గం సభ్యులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# కోదాడ మున్సిపాలిటీలో అన్ని వార్డులో విజయం సాధించాలి

**అందరి మనోభావాల మేరకే కౌన్సిలర్ల అభ్యర్థుల ఎంపిక**

**అవకాశం రాని వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం**

**పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేస్తే సస్పెన్షన్ గురవుతారు.**

**సర్వే నే గీటురాయి కాదుః మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**మున్సిపల్ ఎన్నికల్లో పోటీ పడుతున్న ఆశావాహుల తో సమావేశం**



**కోదాడ, మేజర్ న్యూస్ః** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపిక అందరి మనోభావాల మేరకు జరుగుతుందని, పార్టీకి కష్టపడ్డ వారికి అన్యాయం జరగదని, భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహుల అందరి తో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాటాడారు. సర్వేలో మంచి అభ్యర్థులకు కూడా అనుకూలంగా రాకపోవచ్చని, సర్వేనె గీటురాయి కాదని అన్నారు. అన్ని అంశాలు పరిశీలించి పార్టీ ఎవరికి బీఫామ్ ఇస్తే వారు గెలుపుకు పనిచేయాలని అందుకు వ్యతిరేకంగా పోటీ చేసిన, పని చేసిన పార్టీగుర్తు మీద జరిగే ఎన్నికలు కాబట్టి సస్పెన్షన్ గురవుతారని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో అవకాశం రాని వారికి ప్రభుత్వంలో జిల్లా, రాష్ట్రస్థాయిలో చాలా నామినేట్ పదవులు ఉన్నాయని అందులో అవకాశం కల్పిస్తామన్నారు. నామినేషన్ల చివరితేదీ 30 న అందరూ నామినేషన్ వేయాలని ఈ లోగా ఎవరు వేయవద్దని నేడు సాయంత్రం వరకు అభ్యర్థుల ను ఎంపిక చేసి బీఫారాలు అందజేస్తామన్నారు. కాగా ఎమ్మెల్యే ఎన్నికల లో పార్టీకి వ్యతిరేకంగా పని చేసే ఎమ్మెల్యే గెలిచి, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఇవ్వవద్దని పలువురు నాయకులు, మొదటి నుండి పార్టీలో ఉన్న ఆశావాహులు మంత్రి ఉత్తం కు విన్నవించుకున్నారు. అందరు సమిష్టిగా కృషి చేసి 35 వార్డులకు 35 వార్డులు విజయం సాధించి తీరాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి, పీసీసీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, రాష్ట్ర ఒక బోర్డు కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎంఏ జబ్బార్, డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచులు ఎర్నేని వెంకటరత్నం బాబు, పారా సీతయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ, అల్తాఫ్ హుస్సేన్ పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, టికెట్లు ఆశిస్తున్న వారు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన సదస్సు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామ పంచాయతీ పరిధిలో వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ సంస్థ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది ముందుగా జోనల్ సూపర్వైజర్ బాలజ్యోతి ఈ సందర్భంగా మాట్లాడుతూ హె,చ్,ఐ వి ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని అంటించుకుంటేనే వ్యాపించే వ్యాధి అని మాట్లాడడం జరిగింది. ఈ వ్యాధి హె,చ్,ఐ వి వచ్చిన వారితో కలిసి జీవించడం వల్ల కానీ వారితో షేక్ హ్యాండ్ ఇవ్వడం వల్ల కానీ, వారు వాడిన మరుగుదొడ్లు ఇతరులు వాడటం ద్వారా కానీ, వారిని కుట్టిన దోమలు ఇతరులను కుట్టడం ద్వారా గాని ఈ వ్యాధి వ్యాపించదు అని తెలియజేయడం జరిగింది. కావున 18 సంవత్సరాల వయసు పైబడిన వారు తప్పనిసరిగా ఆరు నెలలకు ఒకసారి హెచ్ఐవి పరీక్షలు చేయించుకుని, రోగి యొక్క స్థితిని తెలుసుకొని, ఆరోగ్యంగా జీవించాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ ఎం,ఎల్ ,హెచ్పి శివ సాయి, గ్రామ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు, రామన్నపేట ఏరియా ఆసుపత్రి ఐ సి,టి,సి కౌన్సిలర్ సైదులు,లింకు వర్కర్ ,మేడి ముకుందం,గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# చెరువు గట్టు క్షేత్రంలో తప్పిన పెను ప్రమాదం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాత్రి అగ్నిగుండాల కార్యక్రమం సమయంలో ఒక్కసారిగా గుట్టపై భగభగమని మంటలు చెలరేగాయి. భక్తులు ఒక్కసారిగా ఆందోళన చెందారు చుట్టుపక్కల అడవికి మంటలు వ్యాపించే ప్రమాదం ఉన్నందున అదే సమయంలో మంటలను అటుగా వెళుతూ గమనించిన ఎస్సై. సైదా బాబు వెంటనే మంటల మధ్యకు వెళ్లి క్షణాల్లోనే మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ధైర్య సాహసంతో మంటలను ఆర్పిన పోలీసులకు భక్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# జనావాసాల మధ్య కంపు కొడుతున్న డ్రైనేజ్

## రోగాల బారిన పడుతున్న ఎస్సీ కాలనీ ప్రజలు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో పట్టణానికి నలువైపులా ఎక్కడ చూసినా చెత్తకుప్పలు మురికి నీటి నిలువ గుంతలు కంపు కొడుతూ దుర్గంధం వెదజల్లుతున్నాయి, పట్టణ కేంద్రం లో పందులు విపరీతంగా జన సంచారంలో తిరుగుతూ మురికి గుంతలు అడ్డగా మార్చుకుంటున్నాయి, రామన్నపేట గ్రామపంచాయతీకి కూతవేటు దూరంలో పట్టణ కేంద్రంలో ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగలేక మురికి నీటితో దర్శనమిస్తూ దుర్గంధం వెదజల్లుతుంది ఈ మురికి నీరు జనావాసాలకు దగ్గరలో మురికి గుంతలు నిలువ నీటితో ఉండడంతో దోమల బెడద తో ప్రజల రోగాల బారిన పడుతున్నారు జిల్లా అధికారులు స్పందించి రామన్నపేట పట్టణం నలువైపులా చెత్త కుప్పలపై మురికి గుంతలపై నిఘా ఏర్పాటు చేసి పరిష్కార మార్గము చూపించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

# కట్టంగూర్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్నాం



**కట్టంగూర్, మేజర్ న్యూస్:** కట్టంగూర్ మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యమని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం రాత్రి గ్రామ పంచాయతీ పరిధిలోని అంబటి వాగులో దోమల నివారణకు పిచికారి చేశారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, వార్డు సభ్యులు పులకరం శ్రీను, ఏనుగు సైదులు, కానుగు శ్రీను, ఏకుల సుజాత సైదులు, యర్కల శశిధర్ గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది చిత్తలూరి జానకి రాములు, యర్కల సత్తయ్య, కాపుగంటి శ్రీనివాస్, కానుగు వెంకన్న, నర్సింగ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని పెంచుకోవాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:**విద్యార్థులు శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం ఆకాంక్షించారు.మునుగోడు మండల స్థాయిలో నిర్వహించిన భౌతిక మరియు రసాయన శాస్త్రం టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బుదవారం ఆయన సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచినప్రథమ బహుమతి జెడ్పిహెచ్?ఎస్ కె.విజయ్?కుమార్,ద్వితీయ బహుమతి కేజీబీవీఎన్.సాయి ప్రసన్న లను అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇలాంటి టాలెంట్ పరీక్షలు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి మేకల అన్నపురెడ్డి, ఉపాధ్యాయులు, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన



**కనగల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కనగల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ రవిశంకర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం తాగి అజాగ్రత్తతో వాహనాలు నడిపితే ప్రమా దాలు జరుగుతాయని వివరించారు. మైనర్ విద్యార్థులకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించి ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. హెల్మెట్, సీటు బెల్టు, డ్రైవింగ్ లైసెన్సు, తప్పనిసరి అని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పద్మ, పి ఈ టి నర్సిరెడ్డి ఉపాధ్యాయులు జానయ్య ,ఆజా జూ , స్వాతి , కరుణాకర్, హెచ్ జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం హైస్కూల్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

# తహసీల్దార్, సర్వేయర్ కు ఘనసన్మానం

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 26వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందాల పవర్ చేతుల మీదుగా మండల తాసిల్దార్ బండ కవిత ఉత్తమ తహసీల్దార్ గా, సర్వేయర్ మంజుల ఉత్తమ సర్వేయర్ గా అవార్డులు అందుకోవడం జరిగింది. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, ఆర్ ఐ లు, డీటీలు, రికార్డు అసిస్టెంట్లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న ఇరువురు అధికారులు మాట్లాడుతూ ఉత్తమ సేవలు అందించినందుకు గాను అవార్డులు లభించినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.